# శారద పెళ్ళి....

రచన :
శ్రీ గంటేడ గౌరునాయుడు.

(గత సంచిక తరువాయి)

ఆ! శారదగారూ! మీ నాన్నగారు బాగున్నారా?

ఆ! చూడండి రాంబాబుగారు! మా గురించి మీరేమీ అనుకోలేదా?

మీ మీద చేసిన దుష్ప్రచారానికి!

అది మీ తప్పుకాదు శారదగారూ. ఆ ప్రచారానికి కారణం మా మేనమామ! అతని కూతుర్ని చేసుకో నన్నానని! యీ విధంగా ప్రచారం చేస్తే నాకెవరూ పిల్ల నివ్వరుకదా? అప్పుడు నేను తప్పకుండా వాళ్ళమ్మాయినే చేసుకుంటాననీ, దానికి తోడు నేను కట్నం తీసుకోనుగా!

ఐతే మీ పెళ్ళి!

నేనింకా పెళ్ళి చేసుకోలేదు.

మరి మీరు?

నాన్నగారేవో సంబంధాలు చూస్తున్నారు.

శారదగారు! నా మీద, నా మాటమీద నమ్మకం వుంచగలరా!

అతని కళ్ళలోకి చూసింది.

నేను మిమ్మల్ని తప్ప యింకొకర్ని పెళ్ళి చేసుకోను!

* * *

శారదా! ఎప్పట్నుంచి ఆ రాంబాబుతో నీకు స్నేహం?

నాన్నా!

వాడితో నీవు తిరిగే తిరుగుళ్ళు నాకే కాదు, చాలమందికి తెలిసింది.

ఛీఛీ! నీపెళ్ళి చెయ్యాలని నేను నానా యాతన పడుతుంటే నువ్విలా!

నాన్నా! నేనేం తప్పుపని చెయ్యలేదు.

లేదు! కానీ! నిన్ను చేసుకోబోయే వాడికి వుండాలిగా నమ్మకం.

నీ తిరుగుళ్ళ గురించి వాళ్ళకు తెల్సింది! యిదే అదనుగా కట్నం ఎక్కువ అడుగుతున్నారు.

నాన్నా! కట్నం ఎక్కువ యిస్తే ఎలా తిరిగినా ఫరవాలేదన్నమాట.

ఇదుగో! యిప్పుడే చెప్తున్నా, యీ రోజు నుంచీ గడపదాటడానికి వీల్లేదు. ఆ గుమాస్తా రుస్కాడితో నీ పెళ్ళి ఖాయం ఐపోయినట్లే.

'నాన్నా!' అచేతనంగా నిలుచుండి పోయింది శారద.

* * *

ఆ రోజు!

తోటపల్లి 'శ్రీ వెంకటేశ్వర దేవస్థానం'లో.

పెళ్ళి! ఒకటి కాదు! చాల పెళ్ళిళ్ళు వాటిల్లో శారద పెళ్ళి!

శారద ఉత్సాహంగా పెళ్ళికి అంగీకరించడం పరంధామయ్యకు చాలా ఆనందంగా వుంది.

నమస్కారం పరంధామయ్యగారు!

అరే! రాంబాబూ, గోపాలం! మీరు!

[ఔ!] అవునండీ యిక్కడ మా 'ఫ్రెండ్' పెళ్ళి వుందీ రోజు.

ఆహా! అలాగా!

మంగళ సూత్రధారణకు ముందు-

బావగారు! కట్నం డబ్బు! పెళ్ళి కొడుకు తండ్రి కళ్ళజోడు సవరించుకుంటూ అడిగాడు.

అంతా సిద్ధంచేసి వుంచాను! యిదుగోండి! అంటూ డబ్బువున్న సంచి అందించాడు పరంధామయ్య వియ్యంకుడికి.

సంచిలోంచి నోట్లకట్ట తీశాడు.

అంతే...!

మోసం! దగా! ఏమిటిది? తెల్ల కాగితాలిచ్చి మమ్మల్ని మోసం చెయ్యాలని చూస్తున్నావా పరంధామయ్యా! ఒరే అబ్బాయ్, సుందరం లే! లేవరా! అన్నాడు, కాదు అరిచాడు, పెళ్ళికొడుకు తండ్రి. పరంధామయ్యకు కళ్ళు బైర్లు కమ్మాయి. తను స్వయంగా డబ్బు సంచిలో పెట్టాడు. మరేమైంది. యీ తెల్ల కాగితాలెలా వచ్చాయి ?

పెళ్ళికొడుకు ఉపవాసంతో లోతుకు పోయిన చెక్కిళ్ళ దవడల్తో, సోడాబుడ్డి కళ్ళద్దాలలోంచి నోరు వెళ్ళబెట్టి చూస్తున్నాడు.

యింకా అలాచూస్తా వేట్రా! లెగు! ముదనష్టపు సంబంధం పెళ్ళికొడుకును రెక్కపట్టుకుని లేవదీశాడు అతని తండ్రి.

ఎంత గుండెలు తీసిన పని! ఏమయ్యా! మోసం చేసి పెళ్ళి చెయ్యాలనుకున్నావా? ఛీఛీ! నీ కూతురు అత్తింటికొచ్చి ఎలా కాపురం చేస్తుందనుకున్నావు. పెళ్ళికొడుకు తల్లి కాబోలు స్థూల కాయాన్ని కదపలేక ఆయాసపడి పోతుంది, ఆవేశపడి పోతుంది.



బావగారు! మీ కాళ్లుపట్టుకుంటాను. అల్లరి పెట్టకండి! ఆమూడు ముళ్ళూ వేయించండి. ఏదో పొరపాటు జరిగింది. ఎలాగో ఒకలా! ఆ డబ్బు మీకు ముట్టచెప్పు కుంటాను. నా కూతురి బ్రతుకు నాశనం చేయకండి. పరంధామయ్య దీనంగా వేడుకుంటున్నాడు వియ్యంకుడిని.

అప్పటికే అక్కడి అధిక సంఖ్యలో వచ్చి చేరారు ప్రేక్షకులు.


'నాన్నా' పెళ్ళిపీటల మీదనించే అరిచింది శారద.

ఆ పెద్దమనిషి కాలు పట్టుకోవడం కంటె ఒక అడ్డగాడిద కాలు పట్టుకోవడం మంచిది. డబ్బుకు గడ్డితినే నీచులు వెగు నాన్నా!

ఏం పెళ్ళికొడుగ్గారూ! మీరు కట్టబోయే తాళి నాకా! నా డబ్బుకా! మీ నాన్న తాళి కట్టమంటె కడతావు! రేపు నన్ను యింటినుండి గెంటెయ్యమంటె గెంటేస్తావ్! అంతేకదూ? 'ఆడదంటే ఆట బొమ్మ! పెళ్ళంటే బొమ్మలాట' అనుకున్నావా! అయ్యా అమ్మితే సంతలో పశువులాగా తలవంచడానికి సిగ్గులేదూ? శారద ఆవేశంగా అంటుంటే అందరూ బొమ్మల్లా నిల్చుండిపోయారు. ఒక ఆడపిల్ల అలా నిలదీసి కడిగేస్తుంటే! ఆశ్చర్యంగా చూస్తున్నారు అందరూ.

నాన్నా! వీళ్ళెటువంటివారో వాళ్ళ నిజస్వరూప మేంటో తేలియ జెయ్యాలనే యీ నాటకం ఆడాను. డబ్బు ఎక్కడకూ పోలేదు. రాంబాబు గారు! యిలారండి అని ప్రక్కనే వున్న రాంబాబును పిల్చింది. రాంబాబు చేతిలో డబ్బు సంచితోనూ, అతన్తోపాటు ఒక టేప్ రికార్డర్‌తో 'గోపాలం' వచ్చారు.

విఘ్నేశ్వర్
VIGNESWAR



లోతు బావుల
జెట్ పంపులు
★
భూమిలోని లోతుబావిలకు, మరియు పెద్ద బావిలకు అన్నింటికి సరిపోవును.

దీన్ని బావిలపై అమర్చవచ్చును. ఇప్పుడు 1 హెచ్. పి. నుంచి 10 హెచ్. పి. వరకు దొరకును.

ట్విన్ టైప్ మరియు పేకర్ టైప్ జెట్ పంపులు, సబ్ మిరిసిబల్ మరియు టర్బైన్ పంపులు అన్ని సైజులలోనూ దొరకును.

తయారించువారు:
శ్రీ విఘ్నేశ్వర్ ఇండస్ట్రీస్
పాపనాయకన్ పాలెం,
కోయంబత్తూరు-641 037.

పరంధామయ్య ఆశ్చర్యంతో అలాగే చూస్తున్నాడు చేష్టలుడిగి. యింతపిల్ల శారద ఎంత ఎత్తుకు ఎదిగిపోయింది.

పరంధామయ్యగారు! అతడెవరో కాదు! ఆ పెళ్ళికొడుకు నాకు దూరపు బంధువు కూడా! కానీ! యింత మోసం చేస్తారని నేననుకోలేదు మీరు నన్ను జబ్బుమనిషి అని అన్నారు. కానీ! నిజానికి! యీ పెళ్ళికొడుకు జబ్బు మనిషి కావలిస్తే! అతనికి వైద్యం చేస్తున్న డాక్టర్ని అడగండి, అంటూ ఒక వ్యక్తిని తీసుకు వచ్చాడు రాంబాబు.

అవునండి పరంధామయ్యగారు అతను చెప్పింది నిజం. అంతా వివరించారు. పెళ్ళికొడుకు టి. బి. పేషంటని! జబ్బు ముదిరి పోయిందనీ!

ఏమండి పెళ్ళికొడుగ్గారు యీ టేప్ రికార్డర్ సాయంతో పోలీసులకు మిమ్మల్ని పట్టివ్వాలనుకుంటున్నాం. మీరేమంటారు గోపాలం? మగ పెళ్ళివారి వేపుచూస్తూ! అప్పటికే జారుకున్నారు, చాలమంది మగ పెళ్ళివారు. నవ్వుకున్నాడు గోపాలం.

పరంధామయ్యగారు, అమ్మాయి చాల తెలివైన పనిచేసింది. ప్రతి ఆడపిల్లా! యిలా! ధైర్యం చేసి ముందడుగు వేస్తే! ప్రతి యువకుడూ రాంబాబులా వుత్సాహంగా ముందుకు వస్తే వరకట్న పిశాచం! ఆహుతైపోదూ! డాక్టర్ గారి మాటలతోపాటు పూలదండలు వేసుకుంటున్న శారదా, రాంబాబుల మీద అక్షితల వర్షం కురిసింది.

అంతా కలలా వుందనుకున్న పరంధామయ్య పాదాలకు వంగి నమస్కరిస్తున్న 'శారదా, రాంబాబులను చూసి యిది నిజం' అని నిర్ధారించుకుని ఆశీర్వదించాడు.

'శారద పెళ్ళి' జరిగిపోయింది. అవమానంతో తిరిగి పోతానేమో అని భయపడ్డ పరంధామయ్య మనసు ఆనందంతో నిండిపోయింది.

(సంపూర్ణం)

మేలైన పొగాకుతో, అత్యుత్తమమైన ఆకులతో, నిపుణులైన పనివారులచే తయారు చేస్తున్నాము.

卐

మల్లిస్సేరి బీడీలు

卐

అత్యుత్తమమైనదని లక్షలాది ప్రజలు వాడుతున్నారు.




Grams: "Mallisseri" Phone: 24031

**Mallisseri Beedi Works**

SULLIVAN STREET, COIMBATORE - 641 001.